మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువ : సీపీ

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని
మహిళా పోలీసు అధికారులతో రాచకొండ సీపీ సుధీర్‌బాబు తదితరులు

మన్సురాబాద్, మార్చి 4: మహిళల్లో సంకల్పశక్తి ఎక్కువగా ఉంటుందని, జీవితంలో ఎదురయ్యే ఎన్నో వివక్షలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతున్నారని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాచకొండ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నాగోల్‌లోని పి.బి.ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. సీపీ సుధీర్‌బాబు మాట్లాడుతూ..దేశంలో అన్ని రంగాల్లోనూ పురుషుల కంటే మహిళలే మెరుగ్గా రాణిస్తూ దేశాభివృద్ధిలో తమదైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. లాయర్లుగా, పోలీసు అధికారులుగా, ఇంజినీర్లుగా, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, విద్యావేత్తలుగా, ప్రతి రంగంలోనూ పనిచేస్తూ తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువని, రాచకొండ కమిషనరేట్‌లో పలు విభాగాల్లో వందలాది మంది మహిళలు సమర్థవంతంగా పనిచేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజ, యాదాద్రి భువనగిరి డీసీపీ రాజేశ్‌చంద్ర, ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, అడ్మిన్ డీసీపీ ఇందిరా, మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, డీసీపీలు మల్లారెడ్డి, శ్రీనివాసులు, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, సైబర్ క్రైమ్ డీసీపీ నాగలక్ష్మి, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్ అరెస్ట్

సిటీబ్యూరో, మార్చి 4(నమస్తే తెలంగాణ): బండ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో గత కొంత కాలంగా పరారీలో ఉన్న రౌడీషీటర్ అలీ బిన్ మహమూద్ జబ్రీ అలియాస్ జబ్రీని సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. అలీబిన్‌పై హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 21 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, ల్యాండ్ గ్రాబింగ్, చీటింగ్, ఫోర్జరీ, బెదిరించడం, హత్యాయత్నాలు వంటి కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. నిందితుడు పరారీలో ఉండటంతోపాటు కోర్టు ట్రయల్స్ కూడా అటెండ్ కాకపోవడంతో అలీ బిన్‌పై కోర్టు 11 నాన్‌బెయిలబుల్ వారెంట్లను జారీ చేసిందని వారు పేర్కొన్నారు.

రైలు ఢీకొని యువకుడు మృతి

మారేడ్‌పల్లి, మార్చి 4:రైలు ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సచిన్ శుక్లా(15) అల్వాల్ రైల్వేస్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మూడో భార్య చేతిలో భర్త హతం

చాంద్రాయణగుట్టలో దారుణ హత్య

చాంద్రాయణగుట్ట మార్చి 4 : కుటుంబ తగాదాల నేపథ్యంలో భర్తను... మూడో భార్య దారుణంగా హత్య చేసింది. ఈ సంఘటన పాతనగరం చాంద్రాయణగుట్టలోని బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఈ సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకున్నది. ఏసీపీ మనోజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మసీయొద్దీన్ పశువుల డాక్టర్. స్వతహాగా వ్యాపారి. మంచి ఆస్తి పరుడు. మొదటి భార్య బంజారా హిల్స్ లో ఉంటారు. రెండో భార్య గురించి వివరాలు తెలియలేదు.మూడో భార్య షబానా తో బండ్ల గూడ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రిస్టల్ టౌన్ షిప్ లో అద్దెకు ఉంటున్నాడు.ఇతని తో పాటు షబానా మాజీ భర్త కొడుకు సమీర్ కూడా ఉంటున్నాడు. గత కొద్ది రోజుల నుండి వీరిమధ్య గొడవలు జరుగుతున్నాయి. మధ్యాహ్నం వీరి మధ్య గొడవ తారస్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో షబానా, ఆమె కొడుకు సమీర్, అతని స్నేహితులు కలిసి ఒంటి గంట సమయం లో మసీయొద్దీన్ కాళ్లు చేతులు కట్టేసి గొంతు కోసి చంపివేశారు.ఈ సమాచారం అందుకు న్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నామని ఏసీపి మనోజ్ కుమార్ తెలిపారు.

ఆడపడుచే హంతకురాలు?

శిరీషను దిండుతో చంపిన భర్త సోదరి

శిరీష (ఫైల్)

మలక్‌పేట, మార్చి 4ః మలక్‌పేటలో ఆదివారం ఉదయం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన శిరీషది హత్యే నని తేలింది. శిరీషకు ఊపిరాడకుండా చేసి దిండు అదిమి చంపినట్లు భర్త వినయ్, ఆడపడుచు సరిత.. పోలీసుల ముందు ఒప్పుకున్నట్టు సమాచారం. శిరీషను ఒప్పించి తన తమ్ముడికి పెళ్లి సంబంధం కుదిర్చిన అక్కే చివరకు ఆమెను అంతమొందించిందని, పోలీసుల విచారణలో వినయ్ అక్క సరితే ప్రధాన హంతకురాలిగా తేలినట్లు సమాచారం. భర్త విదేశాల్లో (ఒమన్)ఉంటుండటంతో సరిత అక్రమ సంబంధాల్ని కొనసాగిస్తున్నదని ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారం శిరీషకు తెలియటంతో ఇద్దరి మధ్య కొన్నాళ్లుగా గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. శనివారం రాత్రి శిరీషతో గొడవపడ్డ సరిత తీవ్రంగా కొట్టి, దిండుతో అదిమి హత్యచేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు తెలిసింది. తనకు పెళ్లి కుదిర్చిన అక్కే చివరకు తన భార్యను అంతమొందించి తన కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసిందని, తన అక్క ఇంత పనిచేసిందా అని వినయ్ పోలీసుల ముందు పశ్చాతాపపడినట్లు సమాచారం. కాగా హత్య కేసులో తన అక్కకు వినయ్ కూడా సహకరించినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. బుధవారం హంతకులిద్దరిని పోలీసులు మీడియా ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం.

కట్టర్లతో కట్‌చేస్తారు.. ఏటీఎంల నగదు దోచేస్తారు..

రావిర్యాల, మైలార్‌దేవ్‌పల్లిలోనూ దోపిడీ చేసింది ఒకే ముఠాగా గుర్తింపు
బెంగళూర్‌లో చోరీ తరువాత హైదరాబాద్‌పై కన్ను
ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రాలే లక్ష్యంగా చోరీలు
అంతర్రాష్ట్ర దోపిడీ ముఠా కోసం పోలీసుల గాలింపు

సిటీబ్యూరో, మార్చి 4(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ శివారులో రెచ్చిపోయిన ఏటీఎం దొంగల ఆచూకీ మూడు రోజులువుతున్నా దొరకలేదు. రావిర్యాలలో ఎస్‌బీఐ ఏటీఎం మిషన్‌ను కట్టర్లతో కట్‌చేసిన దొంగల ముఠా అందులోని రూ. 30 లక్షలతో పరారైంది. ఇదే ముఠా మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోనూ ఎస్‌బీఐ ఏటీఎంను కట్టర్లతో కట్‌చేసి అపహరించేందుకు విఫలయత్నం చేసినట్లు నిర్ధారణ అయ్యింది. అయితే మైలార్‌దేవ్‌పల్లిలో కట్టర్లతో కట్ చేస్తుండగా.. అగ్ని ప్రమాదం సంభవించి ఏటీఎం అగ్నికి ఆహుతి అయ్యిందని, అందులోని రూ.7లక్షల నగదు కూడా కాలిపోయిందనే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కాగా, ఇదే ముఠా బెంగళూర్‌లోనూ ఎస్‌బీఐ ఏటీఎంను అపహరించిందని పోలీసులు ఆధారాలు సేకరించారు. బెంగళూర్ శివారులో శనివారం తెల్లవారుజామున ఎస్‌బీఐ ఏటీఎంలో సీసీ కెమెరాలు పనిచేయకుండా చేసి కట్టర్లతో ఏటీఎం యంత్రాన్ని కోసి అందులో ఉన్న రూ. 30 లక్షలు దొంగలు అపహరించారు. మరుసటి రోజు ఆదివారం తెల్లవారుజామున ఆదిభట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని రావిర్యాలలో ఏటీఎం యంత్రాని కట్‌చేసి అందులోని రూ.30లక్షలు అపహరించిన విషయం తెలిసిందే. అయితే ఈ మూడు ఘటనలకు పాల్పడింది ఒకే ముఠా అని పోలీసులు ఆధారాలు సేకరించారు. ఈ ముఠా ఉపయోగించిన కారును గుర్తించిన పోలీసులు బెంగళూర్, రావిర్యాల, మైలార్‌దేవ్‌పల్లిలో జరిగిన ఘటనల పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను విశ్లేషించడంతో కారుకు సంబంధించిన ఆనవాళ్లు లభించాయి. దీంతో 24 గంటల వ్యవధిలోనే ఈ అంతర్రాష్ట్ర ముఠా ఈ ఏటీఎం చోరీలకు పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తూ ఆ దిశగా దర్యాప్తు ముమ్మరం చేశారు.

ఎస్‌బీఐ ఏటీఎంలే లక్ష్యంగా..!

ఏటీఎం కేంద్రాన్ని చోరీ చేయాలంటే దొంగలు ఎక్కువగా ఎస్‌బీఐ ఏటీఎంలనే ఎంచుకుంటున్నారు. ఇక్కడ భద్రత సరిగా ఉండకపోవడాన్ని గుర్తించిన దొంగలు ఈజీగా దొంగతనం చేస్తున్నారు. ఇటీవల జరిగిన ఏటీఎం దొంగతనాల్లో ఎక్కువగా ఎస్‌బీఐకి సంబంధించినవే ఉంటున్నాయి. చాలా కేంద్రాల్లో సీసీ కెమెరాలతోనే బ్యాంకులు భద్రత నిర్వహిస్తున్నాయి. పోలీసుల సూచనలు పూర్తిస్థాయిలో పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. రావిర్యాలలో ఏటీఎంను కొల్లగొట్టిన తరువాత మైలార్‌దేవ్‌పల్లి ఎస్‌బీఐ ఏటీఎంను టార్గెట్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఒకే రోజు రెండు కాజేయాలని ప్రయత్నించిన ఏటీఎం దొంగలు ఏ రూట్‌లో వచ్చి ఏ రూట్‌లో నుంచి వెళ్లిపోయారనేది పోలీసులు గుర్తించినట్లు తెలిసింది. నిందితులు ఏపీ రిజిస్ట్రేషన్‌తో ఉన్న కారును వాడినట్లు ఆధారాలు సేకరించారు. అయితే దొంగలు వాడిని కారు నంబర్ ఫేక్ అని తేలినట్లు సమాచారం. రెక్కీ నిర్వహించి రాత్రి వేళల్లో ఎవరు లేరని నిర్ధారించుకున్న తరువాతే దొంగతనానికి పాల్పడ్డారా? అర్ధరాత్రి వేళ తిరుగుతూ అనువైన చోట కారు ఆపి ఎస్‌బీఐ ఏటీఎంలను టార్గెట్ చేశారా? అనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఏటీఎం చోరీ ముఠా కోసం ఇటూ రాచకొండ, అటూ సైబరాబాద్ పోలీసులతో పాటు బెంగళూర్ పోలీసులు కూడా గాలిస్తున్నారు. చోరీకి పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు సంబంధించిన వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందాలు పొరుగు రాష్ట్రాల్లో గాలింపు చేపట్టారు. దొంగలు పరారైన రూట్లు, టోల్‌గేట్ల వద్ద ఉన్న సీసీ కెమెరాలను విశ్లేషించారు. సంఘటన జరిగిన సమయంలో దొంగలు ఫోన్లు వాడారా? లేదా? అనే విషయంపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక పక్క సాంకేతికపరమైన అంశాలను విశ్లేషిస్తూ, మరో పక్క ఇతర రాష్ట్రాలలోని ఏటీఎం దొంగల ముఠాలకు సంబంధించిన వివరాలను సేకరించి దర్యాప్తు ముమ్మరం చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★KS పెస్ట్ కంట్రోల్ టేర్మిట్:10 సం॥ల గ్యారెంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8074500886. NT-327477

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329213

★మీ బంగారం మణప్పరం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

SCRAP FOR SALE

★Tenders are invited from the parties who are granted Registration by Pollution Control Board for lifting the Scrap (Cut Belts, Nitrile Flash, Polyester Cord, Scorched Compound, Damaged Oil Seals, Moulded Rubber Products, MS Plastic Barrels, Plastic Carbouys, Polythene Waste, Oil, MS Scrap, Wood, Kachara Scrap & Other Misc.) on Daily basis. Interested Parties may Contact the undersigned for inspection. Last Date of Submission: 11-03-2025. Contact: Manager (Materials), J.K. Fenner (India) Limited, 4 & 22, IDA, Phase IV, Patancheru-502 319, Phone: 08455242636, 9908153792. NT-331011

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

TRAINING

★ఫోటోషాప్ ఉపయోగించి ఆల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటి వద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ ఆల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: 9010292255. NT-329852

RENTAL

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. NT-330582

PLOT FOR SALE

★ఇంటి స్థలం యాదగిరిగుట్టకి 1 కి.మీ., వరంగల్ హైవేకి 3 కి.మీ., రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి అతి దగ్గరలో రెసిడెన్షియల్ ప్లాట్లు అమ్మబడును. B.T. Road Face... ఈరోజే ఇల్లు/కాటేజ్/గెస్ట్‌హౌస్ కట్టుకోవచ్చు. LRS కలదు. Cont: 6300765739. NT-329217

★ORR Exit No: 10, నాగోల్, పసుమాముల, తారామతిపేట్‌కు దగ్గరలో HMDA, RERA Approved Plots గజం: 12,900/- మాత్రమే. బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. Ph: 9392164556. NT-330575

WANTED

★సొంత కారు ఉండి, HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329207

★అర్జెంట్‌గా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. రూమ్ + మీల్స్ ఫ్రీ. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9030001313, 9392663777, 9246663777. NT-329214

CHANGE OF NAME

★I, PASAM MARY PRIYANKA, D/o. PASAM KENNEDY, R/o. 16-2-67/91, P.No. 91, CBCID Colony, Hydernagar, Kukatpally, Hyd., TG-72. Changed My Father Name PASAM CASPER KENNEDY. NT-329218

★I, PASAM KENNEDY, S/o. PLS Prasad Rao, R/o. Plot No. 91, CBCID Colony, Hydernagar, Kukatpally, Hyd., TG-72. Changed My Name as PASAM CASPER KENNEDY. NT-329218

★I, THATITHOTI MADHAVA, S/o. Late Thatithoti Laxmaiah, R/o. Plot No. 4, MES Colony, Picket, SEC'bad-26, T.G. As per Numerology Changed My Name from THATITHOTI MADHAVA to THATITHOTI MAHADEVA. NT-329865

★I, PATHUKULA BALASWAMY, S/o. Late P.Ramulu, R/o. H.No. 12-2-417/46/6&7/602, Meher Supriya Residency, Sharada Nagar Colony, Gudimalkapur, Hyderabad-500 006, Telangana, have Changed My Name as PATHKULA BALA SWAMINAATH. NT-327048

★I, KALPANA (Old Name), R/o. H.No. 5-2-41 F.No. 403, 4th Flr., Mojam Jahi Market, Metro Pillar-1327, Jambagh, Nampally, Hyd-500 095, TS. Changed My Name as KALPANA OTARMAL (New Name), W/o. Babulal Ritesh Kumar. NT-331010

★I, BABULAL JAIN (Old Name), R/o. H.No. 5-2-41, F.No. 403, RK Enclave, Metro Pillar-1327, Jambagh, Hyd-500 012. Hence, I have Changed My Name to BABULAL SHIVRAJ JAIN (New Name), S/o. Shivraj Jain. NT-331010

CHANGE OF NAME

★I, K.SHARANYA, W/o. Karnati Pruthvi Natraj, R/o. H.No. 11-9-50, Road No. 1, Laxmi Nagar Colony, Kothapet, Saroornagar, R.R. Dist. I Changed My New Name as: KARNATI SHARANYA. NT-330595

★I, BIRUDURAJU SUPRIYA, R/o. Flat No. SF1, 2nd Floor, Lavakusa Residency, Road No. 2, Banjarahills, Hyd-34, Mother of TANISHKA wants to Change My Daughter Name as TANISHKA MANJARABAD VIJAY according to her Aadhar Card & Birth Certificate in all Records. NT-330593

★I, NARAPARAJU VENKATA SIVA SAI LALITHA TEJASWI, D/o. Naraparaju Adisesha Srikanth, R/o. Flat No. 302, 3rd Floor, Ammana Nilayam, Lane-4, Opp: SR Nagar Police Station, Ameerpet, Hyderabad-500 038, Telangana. Changed My Name as NARAPARAJU NVSS LALITHA TEJASWI. NT-330705

LOST

★I, VADDEPALLI MANOJ KUMAR, S/o. Vaddepalli Mallesham, R/o. 7-7-255, Jambigadde Road, Jagityal Dist-505 327, Telangana, have Lost My Passport bearing No: K6434939, while travelling from Sec-bad to Nacharam. If found: 9666675344. NT-00018

★I, VADDEPALLI KANAKA MAHALAXMI, W/o. Vaddepalli Venkateshwarlu, R/o. 5-72, Flat-203, Castle Residency, Bapuji Nagar, Nacharam, Uppal, Medchal-Malkajgiri Dist-76, Telangana, has Lost My Passport bearing No: J1210569, while travelling from Sec-bad to Nacharam. If found: 9666675344. NT-00016

★I, NAMALA NAGAMANI, W/o. Namala Kistaiah, R/o. H.No. 1-10-28/228/140, Road No. 6, Nagarjuna Nagar Colony, Kushaiguda, ECIL Post, Hyd-500 062, TG, have Lost My Original Sale Deed Document No. 3098/2006, while travelling at ECIL on 20th February, 2025. If found anyone, pls. Call: 9989742979. NT-329866

★I, ADURI PRAMILA AGNES, W/o. C.Murali Mohan Reddy, R/o. H.No. 2-4-120/18, South Swaroop Nagar, Uppal Medchal District-500 039. I have Lost My Passport No: A2140679 on the Dated 01-01-2010 in SBI Uppal Branch. If found, please *Contact: 9704140403*. NT-330597

★I, UPPULA SATISH BABU, S/o. Kistaiah, R/o. H.No. 2-2-185/24/18/B, Mallikarjuna Nagar, Amberpet, Hyderabad, T.S-500 013. Lost My Original Passport bearing No: S0791772 Lost while Painting House. If anybody found, Call: 9866252731. NT-330594

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు దాపలనున్న సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్ విభాగం, 8-2-203, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-34. Cell: 9848077667
బాలసుబ్రహ్మణ్యనగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మైత్రీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

సెక్రటేరియట్ ఉద్యోగుల క్రీడలు ప్రారంభం

హైదరాబాద్, ఆట ప్రతినిధి, మార్చి 4: బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ ఉద్యోగుల క్రీడా ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లాల్‌బహదూర్ స్టేడియంలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి, బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ స్పోర్ట్స్ కార్యదర్శి వంశీఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుక్క వేసెక్టమీ కోసం అంబులెన్స్

అంబులెన్స్‌లో పెంపుడు కుక్కను తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు

బంజారాహిల్స్, మార్చి 4 : అత్యవసర పరిస్థితిలో రోగుల ప్రాణాలు కాపాడేందుకు రోడ్ల మీద సైరన్ వేసుకుని పరుగులు పెట్టాల్సిన అంబులెన్స్‌లను కొంతమంది వ్యక్తులు దుర్వినియోగం చేస్తున్నారు. అవసరం లేకున్నా సైరన్లు వేసుకుంటూ వాహనదారులను ఇబ్బందులకు గురిచేయడంతో పాటు ట్రాఫిక్ పోలీసులను గందరగోళానికి గురిచేస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం పంజాగుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో వెస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుండగా.. సైరన్ వేసుకుని ఓ అంబులెన్స్ వచ్చింది. అంబులెన్స్‌లో రోగి ఉన్నాడా? లేదా? అని ట్రాఫిక్ పోలీసులు డోర్ తెరిచి చూడగా.. పెంపుడు కుక్క కనిపించింది. దీంతో అంబులెన్స్ డ్రైవర్ లక్ష్మీ నారాయణను ప్రశ్నించగా.. తాను హిమాయత్‌నగర్ నుంచి పెంపుడు కుక్కను తీసుకువస్తున్నానని, మదీనగూడలోని ఐవీ హాస్పిటల్‌లో కుక్కకు వేసెక్టమీ ఆపరేషన్ చేయాల్సి ఉందని చెప్పాడు. వేసెక్టమీ ఆపరేషన్ చేసేందుకు సైరన్ వేసుకుని ఎందుకు వెళ్తున్నావని ట్రాఫిక్ పోలీసులు ప్రశ్నించగా, సమాధానం చెప్పకపోవడంతో అంబులెన్స్‌ను స్వాధీనం చేసుకుని పోలీసులు కేసు నమోదు చేశారు.

నన్ను మీరు పట్టుకోలేరు..

వెంగళరావునగర్, మార్చి 4: చట్టాన్ని ఉల్లంఘించడమే కాకుండా తనను ఎవరేం చేస్తారనే బరితెగింపుతో ఎక్స్ వేదికగా చేసిన కామెంట్‌కు ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు దిమ్మతిరిగేలా అతడి పోస్టుకు రిప్లై ఇచ్చారు. నంబర్ ప్లేట్‌లేని వాహనాలను సీజ్ చేస్తున్నట్లు ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు ఎక్స్ సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేయగా.. ఓ నెటిజన్ స్పందించాడు. 'నేను నా బైక్‌కు నంబర్ ప్లేట్ లేకుండా గత 10 నెలల నుంచి అమీర్‌పేటలో తిరుగుతున్నాను. ఇంతవరకు జప్తు చేయలేదు' అంటూ పోలీసులకు సవాల్ చేస్తూ కామెంట్ చేశాడు. ఆ కామెంట్‌కు రిప్లయ్ ఇచ్చిన ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు 'డియర్ మిడ్ వికెట్.. నీ పాపం కూడా ఏదో ఒక సమయంలో పండుతుంది' అంటూ అతడికి దిమ్మ తిరిగేలా రిప్లై ఇచ్చారు.

హెచ్‌సీఏ లీగ్‌లో సెంచరీతో రాణించిన అరవింద్ శెట్టి

హైదరాబాద్, ఆట ప్రతినిధి, మార్చి 4 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న డీ-డివిజన్ వన్ డే లీగ్ చాంపియన్‌షిప్‌లో అరవింద్ శెట్టి సెంచరీతో రాణించి కెనరా బ్యాంక్ జట్టును ఘన విజయం నమోదు చేయించాడు. మొదట బ్యాటింగ్ చేసిన కెనరా బ్యాంక్ జట్టు 217 పరుగులు చేయగా.. డీ.అరవింద్ కుమార్ శెట్టి 65 బంతుల్లో 17 బౌండరీలతో 102 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన బీహెచ్ఈఎల్ జట్టు 62 పరుగులకే అలౌట్ అయ్యింది.

ఇంట్లో అగ్ని ప్రమాదం.. వృద్ధురాలి మృతి

మల్కాజిగిరి, మార్చి 4: ప్రమాదవశాత్తు మంటల్లో చిక్కుకొని ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ తెలిపిన కథనం ప్రకారం.. ఎన్ ఎన్ ఎండీసీ కాలనీకి చెందిన హీరాదేవి(77)కూతురు సువర్ణలతతో కలిసి ఉంటుంది. సోమవారం ఉదయం సువర్ణలతతోపాటు కుమారుడు అశ్విన్ తో కలిసి కోర్టు పనిమీద బయటకు వెళ్లారు. మధ్యాహ్నం అశ్విన్ ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో నుంచి పొగలు వస్తున్నాయి. వెంటనే లోపలికి వెళ్లి చూడగా.. అమ్మమ్మ హీరాదేవి పూర్తిగా కాలిపోయి మంచంపై పడి ఉంది. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం లాలాగూడలోని రైల్వే దవాఖానకు తరలించారు. అప్పటికే హీరాదేవి మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కాగా, షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించి ఉండొచ్చని పోలీసులు తెలిపారు.

డీసీఎంను ఢీకొట్టిన కారు

భర్త మృతి, భార్య, కొడుకుకు తీవ్ర గాయాలు

దుండిగల్, మార్చి 4: దుండిగల్ లోని ఓఆర్ఆర్ పై రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో భర్త అక్కడికక్కడే మృతి చెందగా.. భార్య, కొడుకుకు తీవ్రగాయాలయ్యాయి. దుండిగల్ పోలీసులు తెలిపిన ప్రకారం.. ఖమ్మం ప్రాంతానికి చెందిన కార్తీక్ (38) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ లో భార్య కొడుకుతో కలిసి నివాసం ఉంటున్నాడు. నగరంలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో భార్యా, పిల్లలతో కలిసి కారులో ఇటీవల సొంత ఊరికి వెళ్లి మంగళవారం తిరిగి హైదరాబాద్‌కు వస్తున్నాడు. ఓఆర్ఆర్‌పై ప్రయాణిస్తుండగా..దుండిగల్ ఎగ్జిట్ 5సమీపంలోకి రాగానే మేడ్చల్ వైపు నుంచి మల్లంపేట వైపు వెళ్తున్న డీసీఎం వాహనాన్ని వెనుక నుంచి కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జు నుజ్జు కావడంతో కారు నడుపుతున్న కార్తీక్ తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కార్తీక్ భార్య, కొడుకుకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన